ఘనంగా ఆవిర్భావం



సిరిసిల్లఅర్బన్: జెండా ఎగుర వేస్తున్న బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు జిల్లాలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 20 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యం లో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జెండావందనం చేస్తున్న మంత్రి కేటీఆర్



చందుర్తి: తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు



సిరిసిల్లటౌన్: సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాస్



వీర్నపల్లిలో..

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం, రైతువేదికలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, వ్యవసాయాధికారిణులు అనూష, సుచరిత, సాయి వైష్ణవి పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రదాతగా సోనియా గాంధీని కీర్తిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నేతృత్వంలో గాంధీచౌక్‌లో ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామని వనిత, చొప్పదండి ప్రకాశ్, సూర దేవరాజు, బాలరాజు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో ఎంపీపీ పడిగెల మానస, తహసీల్దార్ సదానందం, ఎస్‌ఐ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్(టోని) తివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

వీర్నపల్లి: స్థానిక తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీపీ మాలోత్ భూల, ఎస్సై నవత, సర్పంచ్‌లు, బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గంభీరావుపేట: స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ వంగ కరుణ, తహసీల్దార్ మధుసుదన్‌రెడ్డి, ఎస్సై మహేశ్ జెండావిష్కరణలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో ఆయా పార్టీల అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, హమీద్, గంట అశోక్ జెండాను ఎగురవేశారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి, ఎస్సై రాజేశ్, తహసీల్దార్ నరేందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఎల్లారెడ్డిపేట: స్థానికఎంపీడీవో చిరంజీవి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, తహసీల్దార్ జయంత్‌కుమార్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో ఎంపీపీ శరత్‌రావు, తహసీల్దార్ మునీందర్, ఎస్సై వెంకటేశ్వర్లు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ సుమతి జెండా ఎగురవేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు సురేందర్‌రావు, గజ్జెల రాజు, కార్తీక్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

వేములవాడఅర్బన్: మండలంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డాక్టర్ రేగులపాటి మహేశ్‌రావు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: మండల కేంద్రంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు,అధికారులు కార్యాలయాలపై జెండాను ఎగురవేశారు.

బోయినపల్లి: స్థానిక ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహసీల్దార్ దర్పెల్లి నరేశ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేందర్, సెస్ డైరెక్టర్ కొట్టిపెల్లి సుధాకర్, సర్పంచ్ లతశ్రీ, జెడ్పీటీసీ ఉమ, ఎంపీడీవో నల్లా రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, వన్నెల రమణారెడ్డి పతాకావిష్కర చేశారు.

కోనరావుపేట: స్థానిక తహసీల్దార్ రవికాంత్, ఎంపీపీ చంద్రయ్య, సెస్ వైస్‌చైర్మన్ తిరుపతి, ఎస్సై రమాకాంత్, కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్‌పాషా, గొట్టె రామచంద్రం జెండా ఎగురవేశారు.

చందుర్తి: మండల పరిషత్‌లో ఎంపీపీ లావణ్య, తహసీల్దార్ మజీద్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, చందుర్తి, సనుగుల సింగిల్‌విండో చైర్మన్లు శ్రీనివాస్, కిషన్‌రావు, సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై రమేశ్, ఐకేపీ ఏపీఎం రజిత, పశు వైద్యాధికారి నితీస్‌కుమార్, జెడ్పీటీసీ కుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో రాజయ్య, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, చింతపంటి రామస్వామి వేర్వేరుగా జెండాలు ఆవిష్కరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రుద్రంగి: మండలంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మానాలలో వైస్‌ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య పాల్గొన్నారు.



ముస్తాబాద్ జెండా వందనం చేస్తున్న ఎంపీపీ



ఎల్లారెడ్డిపేటలో..



ఇల్లంతకుంటలో..



తంగళ్లపల్లిలో..



గంభీరావుపేటలో..





బోయినపల్లి, కోనరావుపేటలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడరూరల్: మండల పరిషత్ ఆవరణలో..



వేములవాడఅర్బన్: జెండావందనం



సిరిసిల్లఅర్బన్: పతాకావిష్కరణ చేస్తున్న నర్సయ్య



బోయినపల్లి: విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



రుద్రంగి సెస్ కార్యాలయంలో..



జెండా వందనం చేస్తున్న ఎంపీపీ వజ్రమ్మ

క్లుప్తంగా

బీఆర్ఎస్‌పై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఆది శ్రీనివాస్, కేకే

సిరిసిల్లటౌన్: తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ తీరుపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ, మీరాకుమారి, పార్లమెంట్‌లో పోరాటం చేసిన ఎంపీల ఫొటోలతో తదితర నేతల ఫ్లెక్సీలను తమ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వాటిని మున్సిపల్ అధికారులతో తీసివేయించారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు కూడా బీఆర్ఎస్ ఫ్లెక్సీలను తొలగించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలనే తీసేయడాన్ని వ్యతిరేకించారు. నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే తమ పార్టీ ఫ్లెక్సీలను వారే తీసేసిన చోట నుంచి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం నుంచి రహీంఖాన్‌పేట రోడ్డు వరకు ఉపాధిహామీ పథకం ద్వారా బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ వెంకటరమణారెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. రైతులందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చారని, రోడ్డు నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఎంపీడీవో మీర్జా, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

బిల్లులు రాక పరేషాన్



అయన పేరు సోయినేని కరుణాకర్.. వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల సర్పంచ్. గతంలో కూడా ఆయన భార్య సోయినేని లహరి ఐదేళ్లు పదవిలో కొనసాగారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఇతరత్రా దాదాపు రూ.20 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో కొంత వరకు నిధులు మంజూరైనా మిగతావి మంజూరు కాలేదు. ఇలా నెలలుగా నిధుల కోసం ఎదురుచూస్తూ కొత్తగా వచ్చిన అభివృద్ధి పనులు చేయాలంటేనే భయమేస్తుందని అంటున్నారు. ఇలాంటిది వేములవాడ మండలంతో పాటు జిల్లాలోని చాలా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్య.

- రూ.లక్షలు అప్పులు చేసి అభివృద్ధి
- సర్పంచుల కష్టాలు తీరేనా?



చివరి దశలో లింగంపల్లి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులు

వేములవాడరూరల్: గ్రామ ప్రథమ పౌరుడుగా ఎన్నికల్లో గెలిచి తాను ఉన్న సమయంలో గ్రామంలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పదవి చేపట్టిన సర్పంచులకు పదవీకాలం దగ్గర పడుతున్నా చేసిన బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, పంచాయతీ భవన నిర్మాణాలు తదితర అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం నిధులు మంజూరు చేయకున్నా సర్పంచులుగా బాధ్యతతో పనులు చేపట్టారు. అయినా చాలా ఏళ్లుగా నిధులు రాకపోవడంతో అప్పులు తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టిన సర్పంచులకు భారంగా మారింది. దాదాపు పదవీకాలం చేపట్టి నాలుగేళ్లు గడిచినా మరికొన్ని నెలలే సమయం ఉన్నందున ఈ సమయంలో బిల్లులు వస్తాయో రావోనని ఆలోచనలో పడిన సర్పంచులకు ప్రభుత్వం ఐదు రోజుల క్రితం తీపికబురు అందించింది. ఇక నేడో రేపో బిల్లులు వస్తాయని సర్పంచులు ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని అధికారులు అంటున్నారు. ఇక తమకు బిల్లులు వస్తే అప్పులు తీర్చుకుందామని ఆశతో ఉన్న సర్పంచులకు నిత్యం ఎదురు చూపులే ఉన్నాయి.

ఎలాంటి సమాచారం లేదు



పంచాయతీలకు నిధులు మంజూరుపై ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసింది. కానీ ఇప్పటి వరకు మంజూరైనట్లు ఎలాంటి సమాచారం రాలేదు. రాగానే నేరుగా పంచాయతీలకు నిధులు మంజూరవుతాయి.

– రాంరెడ్డి, ఎంపీడీవో, వేమువాడరూరల్

రైతుల రాస్తారోకో

కోనరావుపేట: మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామ రైతులు కోనరావుపేట క్రాసింగ్ వద్ద రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్లాస్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి సమస్యలే ఎదురవుతున్నాయన్నారు. లారీలు రాకపోవడంతో రైతులే తమ సొంత ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిందన్నారు. లారీలు రాకపోవడంతో కొనుగోళ్లు సాగడంలేదన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు రాస రవీందర్‌రెడ్డి రైతులకు మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రవికాంత్ అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడారు. ప్రతి రోజుకో లారీ పంపిస్తామని హామీతో ఆందోళన విరమించారు.



రాస్తారోకో చేస్తున్న రైతులు

హాస్టల్ మంజూరు చేయండి



మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారం డిగ్రీ కళాశాల విద్యార్థులకు వసతిగృహం మంజూరు చేయాలని ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ మంత్రి కేటీఆర్‌ను కోరారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు.

'ఏం సాధించారని ఉత్సవాలు.?'

బోయినపల్లి: నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్రంలో ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను దగా చేస్తోందని బీఎస్పీ చొప్పదండి అసెంబ్లీ ఇన్‌చార్జి కొంకటి శేఖర్ ప్రశ్నించారు. శుక్రవారం కార్యకర్తల సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పేపర్ లీకులతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.

వెంచర్‌ను నిలుపుదల చేయాలి

గంభీరావుపేట: మండల కేంద్రంలో సర్వే నంబర్ 200, 203, 204 భూమిలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ పనులను నిలిపివేయాలని వార్డు సభ్యుడు రెడ్డిమల్ల రాజనర్సు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

రైతు దినోత్సవాలకు తరలిరండి

కోనరావుపేట: రైతు దినోత్సవాలను విజయవంతం చేయాలని ఏవో వెంకట్రామమ్మ కోరారు. కోనరావుపేట, నిమ్మపల్లి, బావుసాయిపేట, కొలనూర్, సుద్దాల, నిజామాబాద్ గ్రామాల్లో శనివారం రైతులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

చెక్కులు పంపిణీ

కోనరావుపేట: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన వంగపెల్లి దేవవ్వకు రూ.35 వేలు, మీన ఎల్లవ్వకు రూ.15 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు.

పవర్ కట్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల పట్టణం బోనాల సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ విద్యుత్ లైన్‌లో మరమ్మతులు ఉన్నందున శనివారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 12 గంటల వరకు ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, పెద్దబోనాల, లలితానగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నియామకం

బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా హరీశ్

ఇల్లంతకుంట: బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మామిడి హరీశ్‌ను నియమిస్తూ బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు చంటి మహేశ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.